# అత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియతో చికిత్స విజయవంతం

**మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యుల వెల్లడి**

**రోగి భద్రత,అత్యుత్తమ ఫలితాలు**

**సాంకేతిక ఆధారిత వైద్య సేవలే ప్రధాన లక్ష్యం**







**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** అత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియతో తీవ్రమైన గుండె వాల్వ్ వ్యాధికి హైదరాబాద్ మలక్ పేట్ యశోదా ఆసుపత్రిలో చికిత్స విజయవంతమైంది.మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత అరుదైన,అత్యాధునిక ట్రాన్స్‌కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి,ప్రాణాపాయ స్థితిలో ఉన్న 75 ఏళ్ల వృద్ధ రోగికి నూతన జీవితం ప్రసాదించారు.అయోర్టిక్ స్టెనోసిస్ అనేది గుండెలోని అయోర్టిక్ వాల్వ్ తీవ్రమైన స్థాయిలో కుంచించుకుపోయే వ్యాధి ముఖ్యంగా వృద్ధుల్లో వాల్వ్‌పై కాల్షియం పేరుకుపోవడం వల్ల రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు,ఛాతినొప్పి,గుండె వైఫల్యం,స్పృహ కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి.సమయానికి చికిత్స చేయకపోతే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం.వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేటకు చెందిన 75 ఏళ్ల వంటేరు మల్లయ్య అనే రోగి తీవ్ర డీజెనరేటివ్ బైకస్పిడ్ అయోర్టిక్ వాల్వ్ వ్యాధి,తీవ్రమైన కాల్సిఫిక్ అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యతో బాధపడుతూ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆశ్రయించారు.సమగ్ర వైద్య పరీక్షలు,గుండె రక్తనాళాల పరీక్ష (సీఏజీ) అనంతరం వైద్యులు టీఏవీఐ ప్రక్రియను సూచించారు.అత్యాధునిక గుండె వాల్వ్ మార్పిడి ప్రక్రియయశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి,

మలక్‌పేట్‌కు చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. బి.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 4న అత్యంత ఆధునిక టీఏవీఐ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మలక్‌పేట్‌కు చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. బి.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పిడి చేసుకునే విధానం ద్వార మెరిల్ మైవాల్ కృత్రిమ అయోర్టిక్ వాల్వ్ విజయవంతంగా అమర్చమన్నారు.వాల్వ్‌పై ఉన్న ఒత్తిడి (గ్రేడియెంట్) 70 ఎఎంఎస్త్ర నుంచి 9 ఎఎంఎస్త్రకు తగ్గింపు చేసి ప్రక్రియ అనంతరం ఎటువంటి వాల్వ్ లీకేజ్ లేకపోవడం తో వెంటనే మెరుగైన గుండె పనితీరు సాధించడం,శస్త్రచికిత్స అనంతరం రోగిని ఐసీసీయూలో ఉంచి ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందించామన్నారు.ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్ పర్యవేక్షణ లో ఐవి ద్రవాలు,బ్రాడ్-స్పెక్ట్రమ్ యాంటీబయాటిక్స్, డయాబెటిస్ నియంత్రణ,ఇన్సులిన్ థెరపీ,రక్తపోటు నియంత్రణ,పోషకాహార సహాయక చికిత్స అందించగా రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నాడు.రోగి రేడియేషన్,కీమోథెరపీని విజయవంతంగా పూర్తిచేశారు.తీవ్రమైన రేడియేషన్ సంబంధిత దుష్ప్రభావాలు ఏమీ కనిపించలేదు.చికిత్స మొత్తం సమయంలో రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా కొనసాగింది.తదుపరి వజైనల్ బ్రాకీథెరపీ (ఎదీ) ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ చేశామన్నారు.విజయవంతమైన ఫలితంఅత్యంత అరుదైన టీఏవీఐ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామన్నారు.తీవ్రమైన కాల్సిఫిక్ అయోర్టిక్ స్టెనోసిస్ వృద్ధుల్లో ప్రాణాపాయ స్థితికి దారితీసే వ్యాధి. టీఏవీఐ వంటి ఆధునిక ప్రక్రియల ద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా గుండె వాల్వ్‌ను విజయవంతంగా మార్చవచ్చు.ఈ కేసులో రోగి చాలా వేగంగా కోలుకోవడం ఆనందంగా ఉందని వైద్యుల అభిప్రాయాలు తెలిపారు.సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ డా.జి.కృష్ణమోహన్ రెడ్డి యశోదా హాస్పిటల్స్,మలక్‌పేట్ మాట్లాడుతూ...వృద్ధ రోగుల్లో గుండె సంబంధిత చికిత్సలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా సమర్థంగా నిర్వహించడం అవసరం.సమన్వయ వైద్య సేవల వల్ల ఈ రోగి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు.మలక్ పేట్ యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందిస్తూ...తెలంగాణలో అత్యాధునిక కార్డియాక్ ఇంటర్వెన్షన్ సేవల సామర్థ్యానికి నిదర్శనం అని అన్నారు.ఈ విజయవంతమైన టీఏవీఐ ప్రక్రియ తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక గుండె వైద్య సేవలు,నిపుణుల వైద్య బృందం,అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక సదుపాయాలకు నిదర్శనమని మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రస్తుతం తెలంగాణలో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ,స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్,క్లిష్ట గుండె సంబంధిత చికిత్సలకు ప్రముఖ కేంద్రంగా ఎదిగిందని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ చిదుర శ్రీనివాస్ లు తెలిపారు.అత్యాధునిక క్యాథ్ ల్యాబ్స్,అనుభవజ్ఞులైన కార్డియాలజిస్టులు,24 గంటల క్రిటికల్ కేర్ సదుపాయాలు,సమగ్ర వైద్య బృందం సమన్వయంతో అత్యంత క్లిష్టమైన గుండె వ్యాధులకు కూడా ప్రపంచ స్థాయి చికిత్సను అందిస్తున్నామని తెలిపారు.రోగి భద్రత,అత్యుత్తమ ఫలితాలు,సాంకేతిక ఆధారిత వైద్య సేవలే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.వివరాల కోసం ఎ. వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378 ని సంప్రదించవచ్చని తెలిపారు.

# కాళేశ్వరాలయ హుండీ లెక్కింపు

**• 47 లక్షల 20 వేల 170 రూపాయలు ఆదాయం**





**తొలి అక్షరం/మహాదేవపూర్ జూన్ 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ హుండీలను శుక్రవారం కార్యనిర్వాహణ అధికారి మహేష్ ఆధ్వర్యంలో హుండీ డబ్బులు లెక్కించారు. 2 నెలల 15 రోజులకు కు గాను రూ. 48.25.170 లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారుసరస్వతి అంత్య పుష్కరల ఆదాయం 97 లక్షల 27 వేల 500 వందలు గత నెల మే 21నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరలకు ఆలయంలో స్వామివారి ప్రసాదం, పలు పూజల టికెట్లకు ఆలయానికి వచ్చిన ఆదాయం 97 లక్షల 27 వేల 500 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి అనిల్ కుమార్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది,ఆలయ సిబ్బంది, లలిత సేవాసమితి సభ్యులు, ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణ, సీతయ్య, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్ రావు, పద్మ,శ్యాంసుందర్ దెవుడా, సత్తయ్య,దుర్గయ్య, పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో మాతృవియోగం.. కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కవిత

**• వెంకటమ్మ పార్థివ దేహానికి నివాళులు..**

**ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచన**





**తొలి అక్షరం/ఇనుగుర్తి/చిన్ననాగారం, జూన్ 12 :** మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మునిగంటి కుమార్, మునిగంటి రమేష్ సోదరుల మాతృమూర్తి వెంకటమ్మ గురువారం రాత్రి కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత శుక్రవారం చిన్ననాగారం గ్రామానికి చేరుకుని వెంకటమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన కవిత, వెంకటమ్మ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యాన్ని కోల్పోకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. వెంకటమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బేతమల్ల చంద్రయ్య, మద్దెల సుధాకర్ గౌడ్, చెడుపాక యాకూబ్, భూక్య బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు మర్రి రంగారావు, బండారి శ్రీనివాస్ రెడ్డి, దాసరి ప్రకాష్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు వెంకటమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా, పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, గ్రామస్తులు అంతిమ దర్శనం చేసుకుని వెంకటమ్మకు తుది వీడ్కోలు పలికారు.

# పాకనాటి సునీల్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**• కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసిన దయన్న**



**తొలి అక్షరం/పెద్దవంగర జూన్ 12:** మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాకనాటి సునీల్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. ప్రధానకార్యదర్శి శ్రీరామ్ సంజయ్. సర్పంచ్ కాసాని హరీష్. మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ సుదీర్. మాజీ సర్పంచ్ చింతల భాస్కర్. పార్టీ నాయకులు, యూత్ నాయకులు సోషల్ మీడియా నాయకులు , పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మండల ఉపసర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సింగం శ్రావణి -ప్రశాంత్

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ కేంద్రంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నెక్కొండ పట్టణ ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్ ని నెక్కొండ మండల ఉపసర్పంచ్ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వరంగల్ జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దండా నరేష్ ఎన్నిక చేయడం జరిగింది ఈ సందర్భంగా సింగం శ్రావణి -ప్రశాంత్ మాట్లాడుతూ నెక్కొండ మండల ఉపసర్పంచ్ లకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా నా నియామకానికి సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , భక్కి అశోక్ జిల్లా అధ్యక్షులకు అందరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

# మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా భానోత్ నవీన్ నాయక్

**• గోట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్ • అజ్మీర మంగ్య నాయక్ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ శివ లాల్ నాయక్**





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ మండలం నందు ఉపసర్పంచుల ఆత్మీయ సమావేశం,మండల కమిటీ ఎన్నిక లో భాగంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు దండా నరేష్ అధ్యక్షతన నెక్కొండ మండల కమిటీ వేయడం జరిగింది. కమిటిలో బానోత్ నవీన్ ని నెక్కొండ మండలం అధ్యక్షుడుగా, సింగం శ్రావణి ని వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .కార్యక్రమంలో జిల్లా నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొనడం జరిగింది.ఈ ఎన్నికల్లో సహకరించటం నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, భక్కి అశోక్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం కేంద్రం నుండి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి . వీరితో పాటు రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ,మహబూబాబాద్ లోకసభ సభ్యులు బలరాం నాయక్ ,ప్రభుత్వ విప్ రామ్ చందర్ నాయక్ , ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ దిగ్గజాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ నరేందర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** ప్రముఖ జర్నలిస్ట్ నరేందర్ దంపతులకు పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజాప్రతినిధులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేందర్ దంపతులు ఇలాగే సుఖసంతోషాలతో, ఆరోగ్య ఐశ్వర్యాలతో నిండి ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఒక్కటైన రెండు మనసులకు మూడు ముళ్ల బంధం వేసి, నాలుగు దిక్కులు తోడై నడవగా, పంచభూతాలు పల్లకిగా మారి, ఆరు జన్మలకు తోడుంటామని ఏడు అడుగులు వేసిన ఈ పవిత్ర దాంపత్య బంధం చిరకాలం నిలవాలని కోరారు. అష్టదిక్పాలకుల ఆశీస్సులు, నవగ్రహాల అనుగ్రహంతో వారి కుటుంబం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.సమాజానికి నిజాయితీతో సేవలందిస్తున్న జర్నలిస్ట్ నరేందర్ దంపతులు ఎప్పటికీ ప్రేమ, అనురాగాలతో కలిసి మెలిసి జీవిస్తూ, పదిమంది మెచ్చుకునే ఆదర్శ దంపతులుగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ని సంవత్సరాలు గడిచినా వారి అనుబంధం మరింత బలపడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందమయ జీవితాన్ని గడపాలని కోరుతూ మరోసారి హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

